తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, అక్టోబర్ 19, 2025 | సంపుటి-1 సంచిక-306 పేజీలు- 11
The Largest Readers Local Digital Daily

## బీసీ రిజర్వేషన్లు మా హక్కు

6



- మేమంతో మాకంత అంటూ
- గత ఎన్నికల ముందే గొంతెత్తినం
- కాంగ్రెస్ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్, బీజేపీ
- తమ పార్టీలు గల్లంత్తుయతా యనే అడ్డంకులు
- ఆ రెండు పార్టీల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు
- మా హక్కులు సాధించే వరకు పోరాటాన్ని విశ్రమించం




# మాఫియా నీడలో మద్యం దుకాణాలు !

## హత్నూర మండలంలో ఇష్టారీతిగా మద్యం వ్యాపారం

- నిబంధనలకు తూట్లు
- మద్యం దుకాణాల వద్ద అసాంఘిక ఘటనలు
- సమయపాలన లేని సిట్టింగ్ రూంలు
- నిద్రావస్థలో ఎక్సైజ్, పోలీసు యంత్రాంగం

వివరాలు 2లో



అధికారుల పర్యవేక్షణ లోపం..నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాల నిర్వహణ చేపట్టడం వల్ల అనేక అసాంఘిక ఘటనలకు, హత్యలకు నిలయంగా మారుతున్నాయి. మద్యం మాఫియా ఆడిందే ఆటగా వ్యవహరిస్తుండడం, వారి కనుసన్నల్లోనే అధికారగణం పనిచేస్తుండడంతో నియంత్రణ లేని మద్యం వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతోంది...మద్యం మాఫియాకు అడ్డాగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కొనసాగుతోంది. ఇటీవల మద్యం దుకాణాల వల్ల జరిగిన పలు ఘటనలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. సిట్టింగ్ రూంలను ఏర్పాటు చేసి ఇష్టారాతిగా కాలపరిమితి లేకుండా తెల్లవార్లు మద్యం అమ్మకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాల్సిందే...

- (ఎండీ జావెద్) (హత్నూర-సిరిన్యూస్):



### రాబోయే రోజుల్లో జాతీయ క్రీడలకు వేదికగా పటాన్ చెరు

- క్రీడలు విద్యార్థుల జీవితంలో భాగం కావాలి
- క్రీడల అభివృద్ధికి ఆధునిక మైదానాలు, అత్యాధునిక వసతులు
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

8

### కొనుగోలు సెంటర్ లను సద్వినియోగం చేసుకోండి

- రైతులు మద్దతు ధర పొందండి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

7





- మంటలు ఆర్పిన ఫైర్ ఇంజన్
- అగ్ని ప్రమాదంపై పోలీసుల ఆరా

## భారీగా ఎగిసిపడ్డ మంటలు

అందోల్ శివారులో కటకం వేణుగోపాల్ టపాసుల హోల్సేల్ షాప్ గోదాం వద్ద భారీ అగ్ని ప్రమాదం జరిగింది. టపాసుల గోదాంలో భారీ అగ్ని ప్రమాదం పెద్ద పెద్ద శబ్దాలతో అగ్ని ప్రమాదం సంభవించింది భారీగా ఎగిసిపడ్డ మంటలు అక్కడ పనిచేస్తున్న కార్మికులు స్థానికులు భయంతో పరుగులు తీశారు జోగిపేట ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పినారు. గోదాములో తగిన జాగ్రత్తలు లేనందున ఈ అగ్నిప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగింది తెలుసుకోవడానికి పోలీసు బృందం దర్యాప్తు చేస్తుందని సంగారెడ్డి జిల్లాలో టపాసుల దుకాణంలో పలు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఇదివరకే జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తెలుస్తామని జోగిపేట ఎస్సై పాండు తెలిపారు. కటకం వేణుగోపాల్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని అక్కడ ఉన్న , స్థానికులు , టపాసులు కొనడానికి వచ్చిన ప్రజలు అంటున్నారు. అందోల్ అక్టోబర్ 18 (సిరిన్యూస్):

3






# మాఫియా నీడలో మద్యం దుకాణాలు !

## హత్నూర మండలంలో ఇష్టారీతిగా మద్యం వ్యాపారం

- నిబంధనలకు తూట్లు
- మద్యం దుకాణాల వద్ద అసాంఘిక ఘటనలు
- సమయపాలన లేని సిట్టింగ్ రూంలు
- నిద్రావస్థలో ఎక్సైజ్, పోలీసు యంత్రాంగం



అధికారుల పర్యవేక్షణ లోపం..నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాల నిర్వహణ చేపట్టడం వల్ల అనేక అసాంఘిక ఘటనలకు, హత్యలకు నిలయంగా మారుతున్నాయి. మద్యం మాఫియా ఆడిందే ఆటగా వ్యవహరిస్తుండడం, వారి కనుసన్నల్లోనే అధికారగణం పనిచేస్తుండడంతో నియంత్రణ లేని మద్యం వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతోంది...మద్యం మాఫియాకు అడ్డాగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కొనసాగుతోంది. ఇటీవల మద్యం దుకాణాల వల్ల జరిగిన పలు ఘటనలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. సిట్టింగ్ రూంలను ఏర్పాటు చేసి ఇష్టారాతిగా కాలపరిమితి లేకుండా తెల్లవార్లు మద్యం అమ్మకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాల్సిందే...

- (ఎండీ జావెద్) (హత్నూర-సిరిన్యూస్):

హత్నూర మండల పరిధిలో వైన్స్ షాపుల నిర్వాహణలో తీవ్ర లోపాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన సమయపాలన, వయస్సు పరిమితి, భద్రతా నియమాలు అన్నీ పక్కనపెట్టి కొందరు వ్యాపారులు లాభాల కోసం సామాజిక బాధ్యతను మరిచిపోయినట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని దౌల్తాబాద్, హత్నూర, చింతల్ చెరువు, కాసాలా వైన్స్ షాపుల్లోనే కాకుండా బోరపట్ల, మల్కాపూర్, చందాపూర్, గుండ్లమాచినూర్, వడ్డేపల్లి, కొన్యాల, పన్యాల కూల్ డ్రింక్స్, కిరాణా దుకాణాలలో కూడా మద్యం విక్రయాలు అధిక ధరలకు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ దుకాణాల్లో వయస్సుతో సంబంధం లేకుండా చిన్న పిల్లలకూ మద్యం అమ్ముతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### మొక్కుబడిగా అధికారుల పనితీరు :

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మద్యం దుకాణాలపై ఎక్సైజ్, పోలీసులు, రెవెన్యూ అధికారులు పలు ఫిర్యాదులు స్వీకరించినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి అదుపు తప్పుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు నిక్కచ్చిగా పనిచేస్తే ఇలాంటి ఘటనలు జరిగేవి కావని ప్రజలు చెబుతున్నారు. మద్యం అమ్మకాలను నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నా సంబంధిత యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్ల వారు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. సమాజంలో పెరుగుతున్న మద్యం దుర్వినియోగం, చట్ట విరుద్ధ విక్రయాలు, ప్రమాదకర సంఘటనలను నివారించాలంటే అధికారులు తక్షణమే స్పందించి పర్యవేక్షణ కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.



### కాలపరిమితి లేని సిట్టింగ్ రూంలు :

హత్నూర మండలం దౌల్తాబాద్, కాసాల, చింతలచెరువు, హత్నూరలోని వైన్స్ షాపుల్లో సిట్టింగ్ రూమ్‌లు అధికార అనుమతులను ఉల్లంఘిస్తూ రాత్రి పూటనే కాకుండా ఉదయం ఆరు గంటలకు కూడా తెరుచుకుని మద్యం విక్రయాలు చేస్తున్నా రు. సిట్టింగ్ రూమ్‌లలో సీసీ కెమెరాలు లేకపోవడం, ఒకవేళ ఉన్నా అవి పనిచే యని స్థితిలో ఉండటం భద్రతా పరంగా తీవ్రమైన లోపమని స్థానికులు సూచిస్తున్నారు.

### గత ఘటనలతో ఆందోళన :

గతంలో కాసాల శివారు వైన్స్ షాపులో జరిగిన ఘోర సంఘటనలో ఓ వ్యక్తిని యువకుడు సీసాతో పొడిచి చంపాడు, ఆ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ కావడం ప్రజలను కలవరపరిచింది. ఇటీవల దౌల్తాబాద్ శ్రీ శక్తి వైన్స్ లో వారం రోజుల క్రితం సాదుల్ నగర్ గ్రామానికి చెందిన పాల మల్లేశం సిట్టింగ్ రూమ్‌లో తాగడానికి వచ్చి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం ప్రజల్లో ఆందోళన కలిగించింది. వైన్ షాప్ యజమాన్యం పట్టించుకోకపోవడం వల్ల అతని ప్రాణాలు పోయాయని, ఇలా నిర్వహణ లోపం, నిబంధనలు గాలికి వదిలేయడంతో ఒక వ్యక్తి ప్రాణం పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.






# భారీగా ఎగిసిపడ్డ మంటలు



అందోల్ శివారులో కటకం వేణుగోపాల్ టపాసుల హోల్సేల్ షాప్ గోదాం వద్ద భారీ అగ్ని ప్రమాదం జరిగింది. టపాసుల గోదాంలో భారీ అగ్ని ప్రమాదం పెద్ద పెద్ద శబ్దాలతో అగ్ని ప్రమాదం సంభవించింది భారీగా ఎగిసిపడ్డ మంటలు అక్కడ పనిచేస్తున్న కార్మికులు స్థానికులు భయంతో పరుగులు తీశారు జోగిపేట ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పినారు. గోదాములో తగిన జాగ్రత్తలు లేనందున ఈ అగ్నిప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగింది తెలుసుకోవడానికి పోలీసు బృందం దర్యాప్తు చేస్తుందని సంగారెడ్డి జిల్లాలో టపాసుల దుకాణంలో పలు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఇదివరకే జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తెలుస్తామని జోగిపేట ఎస్సై పాండు తెలిపారు. కటకం వేణుగోపాల్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని అక్కడ ఉన్న , స్థానికులు , టపాసులు కొనడానికి వచ్చిన ప్రజలు అంటున్నారు.
అందోల్ అక్టోబర్ 18 (సిరిన్యూస్):

- మంటలు ఆర్పిన ఫైర్ ఇంజన్
- అగ్ని ప్రమాదంపై పోలీసుల ఆరా



# బీసీ రిజర్వేషన్లు ప్రకటించే వరకు పోరాటం ఆగదు



- రిజర్వేషన్లు ప్రకటించక పోతే పెద్దఎత్తున ఉద్యమం చేస్తాం

**చిన్నశంకరంపేట,అక్టోబర్18,(సిరి న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల ను చిన్న చూపు చూస్తున్నాయని ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని బీసీ జేఏసీ నాయకులు హెచ్చరించారు. మండ ల కేంద్రంలో రహదారిపై బీసీ జేఏసీ ఆధ్వ ర్యంలో బైక్ ర్యాలీ చేపట్టి మండల కేంద్రం లో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను రాజకీయ పార్టీలకు అతీతంగా వేదిక ఏర్పాటు చేసుకొని ప్రసంగించడం జరి గింది మండల నాయకులు పెద్ద సంఖ్యలో ఈ పాల్గొని మండలంలోని పాఠశాలలు, ప్రధాన రోడ్లపై ఉన్న దుకాణాలను బంద్ చే యించారు,అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వే షన్ ఎప్పటి నుండో ప్రచారంలో ఉందని, కొందరు నాయకులు దీనిని కావాలనే నానబెట్టారని వెల్లడించారు. బీసీలను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఘాటుగా విమర్శించారు. తక్షణమే బీసీ బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందేలా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి చట్టసభ భద్రత కల్పించాలని కేవలం బీసీలను ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని బీసీల ఐక్యత ఏంటో చూపిస్తామని జనాభా ధమాషా ప్రకారం బీసీలు ఎంతుంటే అంత రిజర్వేషన్ ప్రకటించాలని నివేదిక ద్వారా బిసి జేఏసీ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది లేని పక్షంలో మరో తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా బీసీ ఉద్యమాన్ని నడిపిస్తామని త్వరలోనే బీసీ వీధి విధానా లను కూడా ప్రకటించి ఉద్యమాన్ని మరిం త ఉధృతం చేస్తామని బీసీ చేసిన నాయకు లు హెచ్చరించారు బిసి జేఏసీ నాయకు లు, బీసీ సంఘాల నాయ కులు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, మరియు ఇతర రాజ కీయ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీ విద్యార్థి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర బందును విజయవంతం చేశారు.




**వెల్దుర్తి అక్టోబర్ 18, ( సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల కేంద్రంలో బీసీ బందును బిఆర్ఎస్ మండల నాయకులు విజయ వంతంగా వ్యాపార సంస్థల యజమానుల తో స్వచ్ఛందంగా బందును పాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచాల్సిందేనని మం డలంలో బి ఆర్ ఎస్ నేతలు ప్రధాన రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యుడు రమేష్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కోదండ కృష్ణ గౌడ్, మండల రైతు నాయకుడు తోట నరసింహులు,పలువురు నేతలు మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ వస్తుందని, 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పుకుంటూ కాలయాపన చేసి తీరా ఇప్పుడు ప్రతిపక్షాల పైన రుద్ద డం ఎంతవరకు సమంజసం అన్నారు. రిజర్వేషన్ అని చెప్పినప్పుడు కోర్టులు వద్దంటాయా?అవునంటాయా? అని వారి కి తెలియదా అని ప్రశ్నించారు. ప్రభు త్వా నికి కనీసం ఆ మాత్రం అంచనాలు లేకుం డా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ జీవోలు ఎలా జారీ చేస్తుందని అసహనం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లును పొందుపరిచి రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు భూపాల్ రెడ్డి, రమేష్ గౌడ్, కృష్ణ గౌడ్, ప్రతాప్ రెడ్డి, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ గౌడ్, చల్ల మహేష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ అక్టోబర్18 (సిరిన్యూస్) :**జిల్లా ప్రజలు దీపావళి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపు కోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.దీ పావళి పండుగ ఉత్సాహంలో ప్రమాదాలు, అగ్నిప్ర మాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీపావళి సామాగ్రి అమ్మే షాప్ యజమానులు అన్ని అనుమతులు, జాగ్రత్తలు తీసుకొని, కస్టమర్లకు సరసమైన ధరలకే అమ్మాలన్నారు.పటాకులు కాల్చేటప్పుడు పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పాల్గొనాలన్నారు. ఎర్రబట్టలు ,సింథటిక్ వస్త్రాలు ధరించకుండా, పత్తి దుస్తులు ధరించడం మంచిదన్నారు.

పటాకులు కాల్చే ప్రదేశం సమీపంలో నీరు, ఇసుక, బకెట్ లేదా తడి గుడ్డ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలనీ సూచించారు. ప్రభుత్వ అనుమతి పొందిన నాణ్యమైన పటా కులనే వినియోగించాలనీ తెలిపారు. పటాకులు కాల్చేటప్పుడు పెట్రోలు, డీజిల్ వంటి దహన పదార్థాల దగ్గర వెళ్లకూడదనీ, పర్యావరణహిత పటాకులను ఉపయోగించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అగ్ని ప్రమాదాలు, గాయాలు సంభవించినపుడు వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని లేదా అగ్నిమాపక శాఖను సంప్రదించాలనీ సూచించారు. ఏదన్నా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101లేదా 8712699263 కు తెలియజేయాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# గోవర్ధన్ రెడ్డిని సన్మానం



**గుమ్మడిదల రూరల్ , అక్టోబర్ 18 ( సిరి న్యూస్)** :గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామ అంబేద్కర్ మహిళా సంఘం సభ్యులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి మా గ్రామ ప్రజల అభ్యున్నతికి సామాజిక కార్యక్రమాల పురోగతికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తున్నారని విద్య ఆరోగ్యం సేవా కార్యక్రమాల్లో గ్రామానికి ఎన్నో విధాలుగా సహకారం అందిస్తున్నందుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటుహక్కు వినియోగించుకున్న నాయకులు

**మనోహరాబాద్, అక్టోబర్ 18. సిరి న్యూస్) :** మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎంపిక కోసం ఏఐసీసీ ప్రతినిధిరాలు జ్యోతి వాడేరా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో మనోహరాబాద్ మండల నాయకులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శనివారం మండల పార్టీ అధ్యక్షుడు జూపల్లి మల్లారెడ్డి, తూప్రాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎరుకలి నరసింహ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ ముదిరాజ్, మైనార్టీ మండల అధ్యక్షుడు జావిద్ పాషా, కాలకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్నోజి రంగాచారి, నాయకులు మద్దూరి నాగరాజు గౌడ్, మేడ్చల్ రామస్వామి, నరసింహ చారి, రమేష్ ముదిరాజ్, సత్యనారాయణ తదితరులు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడానికి తాము హోటు హక్కు వినియోగించుకున్నామని వారు తెలిపారు.





# నర్సాపూర్ లో సంపూర్ణంగా బంద్

- వాణిజ్య, వ్యాపారులు, విద్యాసంస్థలు వివిధ సంఘాల బంద్ సంపూర్ణం



**నర్సాపూర్, అక్టోబర్ 18 ( సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 42% రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు బిజెపి టిఆర్ఎస్ పార్టీల మద్దతుతో బిల్లు ఆమోదించాయి ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం జీవో నంబర్ తొమ్మిది కూడా తీసుకొచ్చింది 42% రిజర్వేషన్ వ్యతిరేకంగా హైకోర్టులో కేసు వేయడం వలన ఈ జీవో హైకోర్టు కొట్టేసింది హైకోర్టును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు వేయగా రాజ్యాంగ పరంగా రాష్ట్రాలకు 50% మించి రిజిస్ట్రేషన్ ఉండకూడదని సుప్రీం కోర్టు ఈ కేసును కొట్టివేయడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం రాజకీయపరంగా 42 శాతం రిజర్వేషన్ రాష్ట్రంలో అమలు చేసుకోవచ్చు అని లేదా పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించుకోవాలని సుప్రీంకోర్టు తెలియజేసింది రాజ్యాంగ సవరణ చేస్తూ బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ, బిసి ఐక్యవేదిక వివిధ సంఘాలు శనివారం రాష్ట్ర బందు చేపట్టారు ఈ బందులో భాగంగా నర్సాపూర్ పట్టణంలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ వామపక్షాలు బందులో పాల్గొన్నాయి బీ ఆర్ ఎస్ కాంగ్రెస్ నాయకులు పట్టణం లో బైక్ ర్యాలీ నిర్వహించారు పట్టణం లో వాణిజ్య వ్యాపార సంస్థలు, దుకాణాలు పెట్రోల్ బంకులు సినిమా థియేటర్లు విద్యాసంస్థలు షాపింగ్ మాల్స్ వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందును పాటించారు.

**మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్**



కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది సుప్రీంకోర్టులో కేసు కుట్టు వేయడంతో బీసీలలో ఆందోళన నెలకొంది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని బందులో పాల్గొన్న వారందరికీ టిఆర్ఎస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**



రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి 42శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ ఆమోదం కోసం బిల్లు పంపారని కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జీవో జారీ చేసిందని గత పాలకులు బీసీలను విస్మరించి ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే ఉపయోగించుకున్నారని తెలంగాణలో బీసీ బందు నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతు ఇవ్వాలని లేనిపక్షంలో ఏ పార్టీకి పుట్టగతులు ఉండవని అన్నారు.

# బీసీబంద్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ



**కొల్చారం అక్టోబర్ 18 ( సిరి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొల్చారం మండలంలో బీసీల ఐక్యత వర్ధిల్లాలి 42 శాతం రిజర్వేషన్కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని టిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసి బందుకు పిలుపునివ్వగా రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ సూచన మేరకు కొల్చారం మండలంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో బీసీ బంద్ నిర్వహించారు కేంద్రమైన కొల్చారంలో వాణిజ్య దుకాణ సముదాలను బంద్ చేయించి పాఠశాలలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బందుకు మద్దతు తెలపాలని కోరడంతో వాణిజ్య సముదాలతో పాటు పాఠశాలలు జూనియర్ కళాశాల బిసి బందుకు మద్దతు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి దేనని అదేవిధంగా నియోజకవర్గంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అభివృద్ధి పనులతో పాటు బడుగు బలహీన వర్గాల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అనేక చెక్కుల తోపాటు ఎల్ఓసిలు అందజేస్తున్న ఘనత తమ ప్రియతమ నేత ఆవుల రాజిరెడ్డి దేనిని అన్నారు అదేవిధంగా నియోజకవర్గంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తమ నేత సొంత ఖర్చులతో పౌష్టికాహారం అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎప్పుడు అన్యాయం చేయలేదని అసెంబ్లీలో తీర్మానం కూడా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ డాక్టర్ బాలరాజు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు గోవర్ధన్ మాజీ సర్పంచ్ ఆశన్న గారి శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యకు పరిష్కారం



**శివంపేట్ అక్టోబర్ 18 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని లచ్చిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శివయ్య గూడెం తండాలో మంచినీటి సమస్యతో మహిళలు బాధపడుతున్నారని శివయ్య గూడెం తండా గిరిజనులు మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్లారు. మా మంచినీటి సమస్యను పరిష్కరించగలరని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల కోరిక మేరకు తన సొంత నిధుల నుండి 10000 వేల రూపాయలు ఖర్చు చేసి మోటార్ ను బాగు చేయించడంతోపాటు కొత్త సాటర్ను గిరిజనులకు ఇప్పించారు. ఈ సందర్భంగా వారు గిరిజనులు చాలా సంతోషించారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పరి ఆంజనేయులు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు మరింత ఎక్కువగా సేవ చేసే అవకాశం కల్పించాలని గ్రామపంచాయతీ ప్రజలకు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

# కౌడిపల్లి లో సంపూర్ణ బంద్

- స్వచ్ఛందంగా దుకాణాల మూసివేత
- కౌడిపల్లి గ్రామంలో భారీ ర్యాలీ



**కౌడిపల్లి అక్టోబర్ 18 ( సిరి న్యూస్)** మండల కేంద్రమైన కౌడిపల్లి లో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బిసి42 శాతం సాధన కోసం బిసి సంఘాలు తెలంగాణ బంద్ కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీల ఆధ్వర్యంలో శనివారం బంద్ ప్రశాంతంగా సంపూర్ణంగా చేశారు ఉదయం నుండే నాయకులు గ్రామాలలో తిరుగుతూ దుకాణాలు పెట్రోల్ బంకులు పాఠశాలలు బంద్ చేయించారు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వారి దుకాణాలను మూసివేశారు అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా 765 జాతీయ రహదారి రోడ్డుపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు అనంతరం ప్రముఖ నాయకులు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేయాలని కలిసికట్టుగా పోరాటం చేసి రిజర్వేషన్ సాధించుకోవాలని ప్రముఖులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రముఖ నాయకులు సారా రామా గౌడ్ చంద్రం కృష్ణ గౌడ్ రాజేందర్ రాకేష్ అల్మాయపేట ఎల్లం మాటూరి శాఖయ్య పోల నవీన్ బుజరంపేట మల్లేశం బురిగారి రఘు సందీప్ అనిల్ సామి నాయి జింక వెంకటయ్య సంతోష్ గౌడ్ అశోక్ కృష్ణ మహబూబ్ ప్రదీప్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు బిసి సంఘాల సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చిలిపిచేడ్ లో బంద్ సంపూర్ణం

**చిలిపిచెడ్ అక్టోబర్ 18 ( తెలుగు న్యూస్):** మండల కేంద్రమైన చిలిపిచెడులో మండల పరిధిలో అన్ని గ్రామా లలో బిసి 42% సాధన కోసం బీసీ సంఘా లు తెలంగాణ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి, ఎమ్మార్పీఎస్, పార్టీల ఆధ్వర్యంలో శనివా రం బంధు ప్రశాంతంగా సంపూర్ణంగా చేశారు. పాఠశాల బందు చేయించారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వారి దుకా ణాలు మూసివేశారు. అనంతరం మండల కేంద్రంలోని నర్సాపూర్ టు జాతీయ రహదారి రోడ్డుపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రముఖ నాయకులు మాట్లాడుతూ నలభై రెండు శా తం బీసీ రిజర్వేషన్ సాధించేవరకు పోరా టం చేయాలని కలిసికట్టుగా పోరాటం చేసి రిజర్వేషన్ సాధించుకోవాలని ప్రముఖులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండ ల ప్రముఖ నాయకులు కర్రోళ్ల హను మంతు, బెస్త లక్ష్మణ్, అంకం యాదగిరి, సత్యనారాయణ, రాజా గౌడు, పాడెపు పాండరీ, వివిధ పార్టీల నాయకులు బీసీ సంఘాల సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సిరి www.siridaily.com
ఆదివారం
అక్టోబర్-19-2025

# బీసీ రిజర్వేషన్లు మా హక్కు

## మేమంతో మాకంత అంటూ గత ఎన్నికల ముందే గొంతెత్తినం



- కాంగ్రెస్ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్, బీజేపీ
- తమ పార్టీలు గల్లంత్తుయతాయనే అడ్డంకులు
- ఆ రెండు పార్టీల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు
- మా హక్కులు సాధించే వరకు పోరాటాన్ని విశ్రమించం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ వర్గాల సంపూర్ణ మద్దతు
- నీలం మధు ఆధ్వర్యంలో ఇస్నాపూర్ లో రాస్తారోకో
- ప్లకార్డులు ప్రదర్శిస్తూ పాల్గొన్న కాంగ్రెస్, బీసీ శ్రేణులు
- స్వచ్ఛందంగా మూతపడ్డ వ్యాపార సముదాయాలు




**పటాన్ చెరు, అక్టోబర్ 18, (సిరి న్యూస్) :**జనాభా ప్రాతిపదికన రాజకీయ అవకాశాలు తీసుకునే హక్కు మాకుందని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన బీసీ రిజర్వేషన్లను సాధించు కుంటామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీ బంద్ లో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో ఆయన బీసీ మహనీయుల, బీసీ నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. బీసీ వర్గాలతో కలిసి ఇస్నాపూర్ చౌరస్తాలో జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు.

ఈ బంద్ కు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ తమ వ్యాపార సముదాయా లను మూసివేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంటే ఓర్వలేని కొన్ని పార్టీలు ఆ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. కామారెడ్డి లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీ కి కట్టుబడి రేవంత్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టసభలో బిల్లులు ఆమోదించగా, బీఆర్ఎస్, బీజేపీలు దీనిని ఓర్వలేక అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు అమలైతే తమ పార్టీల స్థానాలు తెలంగాణ లో గల్లంతవుతాయనే భయం రెండు పార్టీలకు పట్టుకుందని విమర్శించారు. నిజంగా బిజెపి పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రపతి, గవర్నర్ల దగ్గర బీసీ బిల్లు ఆమోదింప చేసి పార్లమెంట్ లో 9వ షెడ్యూల్ లో పెట్టి మాట్లాడాలని సవాల్ విసిరారు. రెండు పార్టీల కపట నాటకాలను బీసీ బిడ్డలు గమనిస్తున్నారని తెలిపారు. తెలంగాణ బీసీల మంతా గల్లీ గల్లీలో లొల్లి పెట్టి కుట్రలను చేధించి మా రిజర్వేషన్లను సాధించు కుంటామన్నారు. ఆ రెండు పార్టీల కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండ గడతామని పేర్కొన్నారు.

గత ఎన్నికల ముందు 'మేమంతో మా కంత' అని గళమెత్తి పోరాటం షురూ చేశానని గుర్తు చేశారు. బీసీల ఐక్యత, సామాజిక న్యాయం కోసం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపుకుని బీసీ పోరాటాన్ని ఉధృతం చేసి మా న్యాయమైన హక్కులను సాధించు కుంటామని స్పష్టం చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాజకీయంగా న్యాయం చేసేందుకు ప్రయత్నించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సమాజమంతా అండగా నిలుస్తుందన్నారు. మన న్యాయబద్ధమైన రిజర్వేషన్ల హక్కులను సాధించుకునే వరకు ఈ పోరాటం కొనసాగిద్దామని ఆయన బీసీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐ ఎన్ టీ యు సీ అధ్యక్షులు కోల్కురి నరసింహారెడ్డి, ఎంపీటీసీ ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కుమార్ గౌడ్, పటాన్ చెరు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీశైలం, టీపీసీసీ ప్రోటోకాల్ మెంబెర్ ఆదిత్య రెడ్డి, టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, మాజీ మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సుంకరి రవీందర్, ముత్తంగి అశోక్, ఎంఆర్పీఎస్ నాయకులు గడ్డ యాదయ్య, లింగం, మైలారం పాండు, శ్రీనివాస్, రజక నాయకులు వెంకటేష్, సంజీవ, మైనారిటీ నాయకుడు ఖదీర్, ఎట్టెయ్య, మన్నె రాజు, బీసీ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు, టీఎంపీఎస్ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, ప్రజలు, పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

**కొండాపూర్, అక్టోబర్ 18(సిరి న్యూస్) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం జరిగింది ఆ జీవోను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ బీసీ బంద్ కు పిలుపునిచ్చిన తరుణంలో మల్కాపూర్ ఎక్స్ రోడ్ కొండాపూర్ మండల్ కేంద్రాలలో బీసీ సంఘాలు నిర్వహించిన వివిధ ర్యాలీలలో గౌరవ కాంగ్రెస్ సీనియర్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్,ప్రభుదాస్, శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ వెంకటేష్, మామిడిపల్లిఅనిల్ కుమార్, కందుకూరికృష్ణ, గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు బీసీలకు హక్కుగా లభించాల్సిన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయం చేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని అణిచివేయాలని కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టు ద్వారా స్టే విధించడం బాధకరమన్నారు ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధితో న్యాయం కోసం అవసరమైతే సుప్రీంకోర్టులో పోరాడి బీసీలకు 42% రిజర్వేషన్లు అందించే వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు.





**సదాశివపేట. అక్టోబర్ 18. (సిరి న్యూస్)** బిసి సంఘాల సంపూర్ణ బందుకు టిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ శాఖ మద్దతు ప్రకటించడం జరిగింది. పట్టణంలోని పురవీధుల గుండా ద్విచక్ర వాహనంలో తిరుగుతూ ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద్వ రీతిని బయటపెట్టిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సహకారం కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా బీసీ రిజర్వేషన్ కూడా రాజ్యాంగంలో పొందుపరచాలన్నారు. రోడ్డు పై ధర్నా నిర్వహించడం జరిగింది.టిఆర్ఎస్ పట్టణ మండల శాఖ అధ్యక్షులు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బీసీ సంఘాలకు మద్దతు పలికిన మండల పట్టణ టిఆర్ఎస్ శాఖ. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు చీల మల్లన్న, పెద్ద గొల్ల ఆంజనేయులు,పట్టణ కార్యదర్శి వీరేశం, ముద్ద నాగనాథ్, శివరాజ్ పాటిల్, టిఆర్ఎస్ నాయకులు ఆకుల శివకుమార్, నాగుల విజయకుమార్, జబ్బర్, ఖమేల్ , నర్సింలు,ఖాజా,మండల నాయకులు ఆరిపోద్దిన్, పాండు నాయక్, జావిద్, నాగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు సెంటర్ లను

# సద్వినియోగం చేసుకోండి

- రైతులు మద్దతు ధర పొందండి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టేక్మాల్ అక్టోబర్ 18: సిరి న్యూస్):** పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని.. మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని బర్దిపూర్ లో పత్తి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. జిల్లా లో మొత్తం 25939 మంది రైతులు 34903 ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందని. అంచనా వేశారన్నారు. జిల్లా లో సిద్దార్థ జిన్నింగ్ మిల్ పాపన్న పేట్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పత్తి ధర లు పింజరకం బిబి మోడ్ 8110, గా పింజరకము బి స్పెషల్ 8060 గా, పింజరకము ఎం ఇ సి హెచ్ 8010 గా ఉన్నాయన్నారు. ఇందుకు సంబం దించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొను గోలు కేంద్రాలను మనటరింగ్ చేసేం దుకు. ఏఎంసి లాల వారీగా లోకల్ కమిటీలను నియమించి..ఎప్పటికప్పు డు రైతులు మద్దతు ధర పొందెల కృషి చేయాలన్నారు. లీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు. సీసీఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండాజీన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్త లు తీసుకో వాలన్నారు. ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్ని మాపాక శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాల న్నారూ. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఈఓ మంజుల. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహా పాదయాత్ర చేస్తున్న

# స్వాములకు ఘన స్వాగతం



**మనోహరాబాద్, అక్టోబర్ 18. సిరి న్యూస్) :** బాసర నుండి శబరిమలై కి మహా పాదయాత్ర ద్వారా వచ్చిన అయ్యప్ప స్వాములకు శనివారం మండలంలోని కాళ్లకల్ బంగారమ్మ ఆలయం వద్ద గ్రామ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, తాజా మాజీ ఎంపీటీసీ లావణ్య దంపతులు, అయ్యప్ప గురు స్వామి జగ్గ ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు జగన్ గౌడ్ తదితరులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. బంగారమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజ నిర్వహించారు. అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి మాత మందిరం నుండి శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం వరకు 45 రోజుల మహా పాదయాత్ర లో భాగంగా అయ్యప్ప స్వాములు కాళ్లకల్ కు చేరుకున్నారు. అనంతరం నత్తి మల్లేష్ ముదిరాజ్ నివాసంలో అయ్యప్ప భక్తులకు భిక్ష కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అయ్యప్ప భక్తులకు స్వాగతం పలికిన వారిలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కరాటే మల్లేష్ ముదిరాజ్, నాయకులు టీ.వీ. రావు తదితరులు ఉన్నారు.



# ఇది ఆరంభం మాత్రమే

- రిజర్వేషన్ సాధించుకునే వరకు పోరాటం ఆగదు
- అఖిల పక్ష నాయకులు

**నార్సింగి, అక్టోబర్ 18 (సిరి న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయగా కొందరు హై కోర్టు లో కేసు వేయడం తో స్టే విధించింది. రిజర్వేషన్ల పై స్టే విధించడం పట్ల నిరసనగా బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్ మండలం లో పోలీసుల పహారా మధ్య ప్రశాంతంగా, సంపూర్ణంగా జరిగింది. బీసీ సంఘాల నాయకులు, అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో వ్యాపార, వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా మూసి వేసి బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల న్యాయబద్ధమైన 42 శాతం రిజర్వేషన్ ను అడ్డుకోవడం దారుణమని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్న విధంగానే బీసీ ల రిజర్వేషన్ ను సాధించుకుంటామని అన్నారు. ఇది ఉద్యమ ఆరంభం మాత్రమే అని, రిజర్వేషన్ సాధించే వరకు పోరాటాన్ని ఆపమని అఖిల పక్ష నాయకులు ప్రకటించారు. బీసీ ల హక్కుల సాధనకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కండ్లకోయ యాదగిరి, మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు గుర్రాల సుధాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు అంచనూరి రాజేష్, మండల యూత్ మాజీ అధ్యక్షుడు బాచి స్వామి, మైనారిటీ నాయకుడు జహీర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు శిర్న చంద్ర శేఖర్, పట్టణ అధ్యక్షుడు మైలారం నరసింహులు, బీజేపీ బీసీ మండల అధ్యక్షుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.



**కొల్చారం అక్టోబర్18 ( సిరి న్యూస్):** కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కొల్చారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బీసీ బంద్ విజయవంతం అయ్యింది మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు ముత్యం గారి సంతోష్ అరిగి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొల్చారంలోని ఎన్ హెచ్ 765d జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని 42% రిజర్వేషన్ ఇవ్వడంలో కావాలని చౌకబారు రాజకీయం చేస్తుందని విమర్శించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు గౌరవ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖ రావు 10 సంవత్సరాల హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీ దేనిని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు ఆరు గ్యారెంటీలు కూడా సక్రమంగా అమలు చేయాలేధని విమర్శించారు ఏదో తూతు మంత్రంగా బీసీలకు మద్దతుగా కాంగ్రెస్ బిజెపి వ్యవహరిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ గుప్తా రాజా గౌడ్ సారా సుదర్శన్ చౌరి గారి ప్రవీణ్ కిస్టాపూర్ మాజీ సర్పంచ్ గోదావరి ఆశన్న గారి అంజయ్య నింగోడ్ల చెన్నయ్య అక్కమ్మ గారి శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



**శివంపేట్ అక్టోబర్ 18 ( సిరి న్యూస్) :** శివంపేట్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు పిసి బందును విజయవంతం చేశారు. అందులో భాగంగా శివంపేట మం డల కేంద్రంలో నర్సాపూర్ తూప్రా న్ ప్రధాన రహదారిపై ధర్నాను నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలిపారు. అంతకుముందు బీసీ బంద్ కు సహకరించవల సిందిగా దుకాణదారులను వ్యాపార స్తులను కోరడంతో తమ తమ దుకాణాలను మూసివేసి బీసీబందుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల తాజామాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మెదక్ జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులుమన్సూర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజి పేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య ముదిరాజ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# రాబోయే రోజుల్లో జాతీయ క్రీడలకు వేదికగా పటాన్ చెరు



- క్రీడలు విద్యార్థుల జీవితంలో భాగం కావాలి
- క్రీడల అభివృద్ధికి ఆధునిక మైదానాలు, అత్యాధునిక వసతులు
- ఇక ప్రతి ఏటా జిల్లా, రాష్ట్ర, జాతీయ క్రీడలకు ఆతిథ్యం అందిస్తాం
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ముగిసిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడలు
- అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో
- మహబూబ్ నగర్ జిల్లాకు ప్రథమ స్థానం
- ఖమ్మం జిల్లాకు రెండవ స్థానం
- నల్గొండ జిల్లాకు మూడవ స్థానం.
- వరంగల్ జిల్లాకు నాలుగవ స్థానం
- అండర్ 14 కబడ్డీ బాలుర విభాగంలో
- ప్రథమ స్థానం మెదక్ జిల్లా
- ద్వితీయ స్థానం నల్గొండ జిల్లా
- మూడవ స్థానం రంగారెడ్డి జిల్లా
- 4వ స్థానం మహబూబ్ నగర్ జిల్లా
- అండర్ 17 వాలీబాల్ బాలుర విభాగంలో
- ప్రథమ స్థానం ఖమ్మం జిల్లా
- ద్వితీయ స్థానం వరంగల్ జిల్లా
- తృతీయ స్థానం రంగారెడ్డి జిల్లా
- నాల్గవ స్థానం మహబూబ్ నగర్ జిల్లా

**పటాన్ చెరు, అక్టోబర్ 18, (సిరి న్యూస్) :** క్రీడలకు, క్రీడాకారులకు కేంద్రంగా పటాన్ చెరు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు ఆతిథ్యం ఇవ్వబోతున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలుర, బాలికల కబడ్డీ మరియు అండర్ 17 బాలుర వాలీబాల్ విభాగం రాష్ట్ర స్థాయి పోటీలు శనివారం రాత్రి అంగరంగ వైభవంగా ముగిసాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి క్రీడాకారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వాలీబాల్ జాతీయ స్థాయి క్రీడాకారుడు కృష్ణంరాజుతో పాటు రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులను ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. సమిష్టి కృషితో రాష్ట్రస్థాయి క్రీడలను విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి కలిగిన ఎమ్మెల్యే లభించడం పటాన్చెరు నియోజకవర్గ ప్రజల అదృష్టం అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడలకు సంపూర్ణ మద్దతు అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను అభినందించారు. రాబోయే రోజుల్లో జాతీయస్థాయి కబడ్డీ జట్టులో తెలంగాణ క్రీడాకారుల ప్రాతినిధ్యం పెరగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభినందనీయుడు అన్నారు. కబడ్డీ క్రీడలో జాతీయ స్థాయిలో మెదక్ జిల్లా క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించడం ప్రశంసనీయమన్నారు. రాబోయే రోజుల్లో పటాన్చెరు నియోజకవర్గం నుండి కబడ్డీ క్రీడాకారులు సైతం జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావాలని అభిలాషించారు. శనివారం రాత్రి వేలాది మంది అభిమానుల మధ్య జరిగిన అండర్ 14 బాలుర కబడ్డీ ఫైనల్ మ్యాచ్ లో నల్లగొండ జిల్లా జట్టుపై మెదక్ జట్టు ఘన విజయం సాధించింది. అండర్ 14 బాలికల కబడ్డీ ఫైనల్ మ్యాచ్ లో మహబూబ్ నగర్ జిల్లా జట్టు పైన ఖమ్మం జిల్లా జట్టు పైన ఘన విజయం సాధించింది. అండర్ 17 బాలుర వాలీబాల్ ఫైనల్ మ్యాచ్ లో వరంగల్ జిల్లా జట్టు పైన ఖమ్మం జిల్లా జట్టు ఘన విజయం సాధించింది.

ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్ సపనా దేవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎంఈవోలు పీపీ రాథోడ్, నాగేశ్వర్ నాయక్, సిఐలు వినాయక రెడ్డి, లాలునాయక్, గౌసుద్దీన్, పుర ప్రముఖులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# గుమ్మడిదల పారిశ్రామికవాడలో బంద్ సంపూర్ణం



**గుమ్మడిదల రూరల్ అక్టోబర్ 18 (సిరి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ సందర్భంగా బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ గుమ్మడిదల మండలంలో శనివారం సంపూర్ణంగా జరిగింది. ఉదయం నుండే అన్ని పార్టీల నాయకులు గ్రామాలలోని దుకాణాలను బంద్ చేయించారు. గుమ్మడిదల బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. బొంతపల్లి కమాన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో పారిశ్రామికవాడలో బంద్ ను సంపూర్ణంగా నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తానే కోర్టులో కేసులు వేయించి స్టే తెచ్చుకున్న తీరు ప్రజలను మోసం చేసే దానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్,సంజీవరెడ్డి, కౌశిక్ గౌడ్, తుపాకుల రాజు, దర్గా శ్రీనివాస్, మంగయ్య, కుమ్మరి ఆంజనేయులు, శేఖర్ గౌడ్, లక్ష్మణ్, ఆంజనేయులు, గణేష్ అప్ప, వినోద్, రమేష్, గోపాల్, సత్యనారాయణ, బాల్ రెడ్డి, నర్సింలు, చక్రపాణి, భార్గవ్ చారి, పద్మా రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



**సదాశివపేట. అక్టోబర్ 18. (సిరి న్యూస్)** బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలని సదాశివపేటలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జావేద్ మాట్లాడుతూ బీసీలను తక్కువ చూపు చూస్తున్నారని, బీసీ ప్రజలు తలుచుకుంటే ఏదైనా చేయగలుగుతామన్నారు.ఇప్పటికైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంతయ్య, మండలాధ్యక్షుడు రాములు యాదవ్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేష్, పట్టణ ఉపాధ్యక్షుడు పరిగి శ్రీను, జాయింట్ సెక్రెటరీ అశోక్, బీసీ సంఘం సదాశివపేట మండల అధ్యక్షుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



**అందోల్ అక్టోబర్ 18 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం జోగిపేటలో విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీల హక్కులను కాపాడుకోవడానికి వెనకబడిన తరగతులను 42% పెర్సెంట్ రిజర్వేషన్ లను కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పెద్దలు రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా , బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్ కొండా సురేఖ, ఇతర ఏమ్మెల్యే లు ఏమ్మెల్సీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరిది ఒకే మాట బీసీలకు 42% పెర్సెంట్ రిజెర్వేషన్ తప్పకుండ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు పెట్టి అమలు చేయాల్సిందే అని అందరూ ఒకే తాటి పైన ఉన్నారు బిఆర్ఎస్, బీజేపీ రెండు కూడా బీసీలకు అన్యాయం చేస్తూ వాళ్ళ కపట నాటకాలు ఆడుతూ బీసీలను మోసం చేస్తున్నాయి వీళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు.



**ఆందోల్ అక్టోబర్ 18. (సిరిన్యూస్) :** జోగిపేట లో బిసి సంఘాల సంపూర్ణ బందుకు బిఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించడం జరిగింది. జోగిపేట పట్టణంలోని పురవీధుల గుండా , కాలినడకన తిరుగుతూ షాపులను బంధు చేయించారు , ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద్వ రీతిని బయటపెట్టిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సహకారం కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా బీసీ రిజర్వేషన్ కూడా రాజ్యాంగంలో పొందుపరచాలన్నారు. రోడ్డు పై ధర్నా నిర్వహించడం జరిగింది.బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీ సంఘాలకు మద్దతు పలికారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్, మాజీ కౌన్సిలర్ , ప్రవీణ సంతోష్, చాపల వెంకటేశం, దుర్గయ్య, మాజీ ఎంపీపీ రామ గౌడ్ , షకీల్, మొగులయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫెడరేషన్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

- సాయంత్రం ముగింపు పోటీలు, బహుమతుల ప్రదానం



**పటాన్ చెరు, అక్టోబర్ 18, (సిరి న్యూస్) :** పటాన్ చెరు పట్టణం లోని మైత్రి మైదానం వేదికగా జరుగుతున్న 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్, కబడ్డీ చివరి రోజు పోటీలను శనివారం ఉదయం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి అల్పాహారం చేశారు. క్రీడలలో చివరి రోజున శనివారం అండర్ 14 బాలురు, బాలికలు కబడ్డీ విభాగం, అండర్ 17 బాలుర వాలీబాల్ పోటీలలో సెమీ ఫైనల్స్, ఫైనల్స్ జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జరగనున్న పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లు జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తాయని తెలిపారు. ఈ రోజు సాయంత్రం ముగింపు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలి

- పెద్ద శంకరంపేట బీసీ బంద్ విజయవంతం
- నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్ర రాజన్ గౌడ్



**పెద్ద శంకరంపేట అక్టోబర్18 ( సిరి న్యూస్) :** మేమంతా మాకెంత అనే నినాదం తో బి సి కుల సంఘాలు గళం విప్పి తమ హక్కుల కోసం పోరాటాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ సంఘాల పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా పెద్ద శంకరంపేట మండలం బంద్ విజయవంతం అయింది.. ఈ సందర్భంగా నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్ర0 రాజన్ గౌడ్ వివిధ పార్టీల బీసీ సంఘం జే ఏ సి నాయకులు జంగం శ్రీనివాస్, రాయిని మధుసూదన్, బండల శ్రావణ్ కుమార్, ఆధ్వర్యంలో విద్యాసంస్థలు ప్రవేట్ దుకాణాలు మూసి వేయించి బీసీ బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్ర0 రాజన్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా కల్పించాలని డిమాండ్ చేశారు.. జనాభాలో అగ్రభాగాలు ఉన్న బీసీలకు ఎన్నో ఏళ్లుగా అన్యాయం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి బీసీలకు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పేట తహసిల్దారుకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కాంగ్రెస్ వివిధ బి సి కుల సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు..



**పెద్ద శంకరంపేట అక్టోబర్18 ( సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట మండల లోని బీసీ బంద్ విజయవంతం మండల పార్టీ మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు మండల కేంద్రమైన శంకరంపేట లోని గాంధీ చౌరస్తా నుండి రాస్తకోక నిర్వహించారు పేట అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని 42% రిజర్వేషన్ ఇవ్వడంలో కావాలని రాజకీయం చేస్తుందని విమర్శించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖ రావు 10 సంవత్సరాల హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ చెందుతుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని..ఆరు గ్యారెంటీలు కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు.. ప్రజలకు రైతులకు ఏదో గొప్ప చేశామని చెప్పడం కాదు ఆర్ గ్యారంటీ నెరవేర్చి అప్పుడు ప్రజలకు ఓట్లు అడగండి.. ఈసారి స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తాం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. సురేష్ గౌడ్, దత్తు, సీనియర్ నాయకులు భూత్కూరు సుభాష్, శంకర్ గౌడ్, అంజయ్య, యాదుల్, మాజీ సర్పంచ్ అశోక్, నాయకులు నరసింహ చారి, ఉప్పరి సాయిలు, వడ్డే నాగయ్య, మంగలి శ్రీనివాస్, మంగలి యాదగిరి, జయరాజ్, అశ్విన్, ప్రశాంత్, పోశెట్టి, జైపాల్,తదితరులు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణాల కూల్చివేత





**అమీన్ పూర్, అక్టోబర్ 18, (సిరిన్యూస్) :** అమీన్ పూర్ పట్టణ పరిధి లో ప్రభుత్వ సెలవు దినాలు వస్తే చాలు అక్రమార్కులకు ఆడింది ఆట పాడింది పాట, రాత్రికి రాత్రి ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు పూర్తి చేస్తారు, అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి నోటరీ పేరుతో విక్రయిస్తూ ఒక్కో ఫ్లాట్ కి లక్షల్లో జేబులు నింపుకుంటున్నారు, ఇట్టి నిర్మాణాలకు సంబంధిత శాఖల సమన్వయంతో కొన్ని రోజుల్లోనే ఇంటి నెంబర్లు, విద్యుత్ మీటర్లు కూడా వచ్చేస్తాయి, ఈ తతంగం అంతా కొంతమంది రాజకీయ నాయకుల ప్రాబల్యంతోనే జరుగుతోందని వినికిడి, ఇట్టి నిర్మాణాలపై తహసిల్దార్ వెంకటేష్ కన్నెర చేశారు, అక్రమ నిర్మాణాల వద్దకు స్వయంగ వారి సిబ్బందితో వెళ్లి కూల్చివేతలు చేపట్టారు, శనివారం సాయంత్రం పట్టణ పరిధిలోని ప్రభుత్వ సర్వే నంబర్ 673/2 ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న అక్రమ బేస్మెంట్ లతో పాటు కొన్ని నిర్మాణాలను కూల్చివేశారు, ఈ సందర్భంగ తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల రక్షణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని, అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని, వారిపైన క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు మంజూరు చేయడం అత్యవసరం

- **పటాన్‌చెరు నియోజకవర్గ వీరశైవ లింగాయత్ సమాజం**
- **బీసీల జేఏసీకి మద్దతు ప్రకటించిన వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు**





**పటాన్ చెరు, అక్టోబర్ 18, (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు ఇప్పాపల్లి నర్సింలు ఆధ్వర్యంలో, పటాన్‌చెరు నియోజకవర్గ వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు బీసీ వర్గాలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు మంజూరు చేయాలన్న బీసీ జేఏసీ డిమాండ్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ వీరశైవ లింగాయత్ సమాజం వారు మాట్లాడుతూ... వెనుకబడిన వర్గాల అభివృద్ధి సమాజ సమగ్రాభివృద్ధికి కీలకమని, బీసీల జనాభా నిష్పత్తిని పరిగణనలోకి తీసుకొని 42% రిజర్వేషన్లు మంజూరు చేయడం అత్యవసరమని తెలిపారు. వీరశైవ లింగాయత్ సమాజం ఎల్లప్పుడూ వెనుకబడిన తరగతుల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీల ఆర్థిక, విద్యా మరియు సామాజిక పురోగతికి రిజర్వేషన్లు కీలకమని అన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు పటాన్‌చెరు మండల తహసిల్దార్ రంగారావుకి వినతిపత్రం అందజేశారు. సంగారెడ్డి జిల్లా లింగాయత్ ఉపాధ్యక్షుడు అవంతచ సుధాకర్, నీలకంఠప్ప, బీరంగూడ లింగాయత్ అధ్యక్షుడు బస్వరాజ్, చందర్‌శేఖర్, జగదీశ్, సోమశేఖర్, పాట్లోల్ల ప్రభీన్ కుమార్, విజయ్, సుధాకర్, రాజ్ కుమార్ పాటిల్, పాట్లోల్ల మధుకర్, జగప్ప, ఓంకార్, లింగాయత్ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# కటకం వేణుగోపాల్ టపాసుల గోదాంలో భారీ అగ్నిప్రమాదం

- **ఘటన స్థలానికి చేరుకున్న డిప్యూటీ తాసిల్దార్ మధుకర్ రెడ్డి**
- **మున్సిపల్ కమిషనర్ రవీందర్**



**అందోల్ అక్టోబర్ 18 (సిరిన్యూస్) :** అందోల్ శివారులో కటకం వేణుగోపాల్ హోల్సేల్ షాప్ గోదాం వద్ద భారీ అగ్ని ప్రమాదం జరిగింది. టపాసుల గోదాంలో భారీ అగ్ని ప్రమాదం పెద్ద శబ్దాలతో అగ్ని ప్రమాదం సంభవించింది భారీగా ఎగిసిపడ్డ మంటలు అక్కడ పనిచేస్తున్న కార్మికులు స్థానికులు భయంతో పరుగులు తీశారు. జోగిపేట ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పినారు. గోదాములో తగిన జాగ్రత్తలు లేనందున ఈ అగ్నిప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగింది? తెలుసుకోవడానికి పోలీసు బృందం, డిప్యూటీ తహసిల్దార్ మధుకర్ రెడ్డి, దర్యాప్తు చేపట్టాక వివరాలు వెల్లడిస్తామని, డిప్యూటీ ఎమ్మార్వో మధుకర్ రెడ్డి తెలిపారు. మిగతా వారైనా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేదంటే వారిపై ప్రభుత్వ పరంగా చర్యలు ఉంటాయని డిప్యూటీ ఎమ్మార్వో మధుకర్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో టపాసుల దుకాణంలో పలు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఇదివరకే జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తెలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఎస్సై పాండు ,మున్సిపల్ కమిషనర్ రవీందర్, శానిటైజర్ ఇన్స్పెక్టర్ వినయ్, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ళ రేఖ ప్రవీణ్, మాజీ వైస్ చైర్మన్ తుడం రాములు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు పెళ్లికి రావాలని సీఎంని ఆహ్వానించిన ఎమ్మెల్సీ



**అమీన్ పూర్, అక్టోబర్ 18, (సిరిన్యూస్) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి -గోదావరి దంపతులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 24వ తేదీన హైదరాబాద్ లో జరుగనున్న తమ కుమారుడు అనీష్ రెడ్డి వివాహం వివాహానికి హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డి కి ఆహ్వానపత్రికను అందజేశారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి వెంట ఆయన సతీమణి బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, తదితరులు ఉన్నారు.

# బీసీల పట్ల బీజేపీ ధ్వంద వైఖరికి నిరసనగా ప్రదర్శన




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 18 (సిరి న్యూస్) :** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలని వామపక్షపార్టీలు,బీసీ సంఘాలు తలపెట్టిన బంద్ లో భాగంగా నేడు సంగారెడ్డి జిల్లా కేంద్రం లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేసి కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేయటం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక పోలీస్ లకు సిపిఎం నాయకులకు తోపులాట జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతు తో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపినప్పటికీ బీజేపీ మోడీ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు అడ్డుతగులుతుందని విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రములో అఖిలపక్షలతో కేంద్రంపై ఒత్తిడి చేయడానికి కృషి చేయాలని అన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్లు వచ్చేవరకు పోరాడాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం చట్టం చేసే వరకు అఖిలపక్షాలందరూ బిజెపి మెడలు వంచేలా పోరాటాలు చేయాలని అన్నారు.ఈ రిజర్వేషన్లు సాధనలో సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి,రేవంత్, నాయకులు అశోక్, ఆశన్న గౌడ్, శివ కుమార్,శ్రీనివాస్ గౌడ్,నాగభూషణం, విట్టల్, దత్తు, బాలరాజు, పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గడపగడపకు ప్రచారం

- **బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా పటాన్ చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి**



**అమీన్ పూర్, అక్టోబర్ 18, (సిరిన్యూస్) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగ ఈ రోజు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని జమామస్జిద్ ప్రాంగణంలో మైనార్టీ సోదరులతో కలిసి ప్రచారం నిర్వహించిన పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, వారితోపాటు మాజీ ఎమ్మెల్సీ శ్రీ సలీం , డివిజన్ సెక్రటరీ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, ఆ అభివృద్ధిని కొనసాగించే నిబద్ధతతో మాగంటి సునీత గారు ముందుకు వస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాగంటి సునీతను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ గూడ్ల సాగర్ , బీఆర్ఎస్ నాయకులు ఇంద్రా రెడ్డి, ఓం ప్రకాష్, సందీప్, సంపత్ గౌడ్, వెంకట్ రెడ్డి, అజ్జు, చిన్న, నరేష్ పాల్గొన్నారు.

# బీసీలకు అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నాయి సంతోషం



- అన్ని పార్టీలు బీసీల కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి
- నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి

**హత్నూర, అక్టోబర్ 18,(సిరి న్యూస్):** బీసీ తెలంగాణ బంద్ పిలుపు మద్దతుగా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామం అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం ఆయా పార్టీల నాయకులు రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. అంతేకాకుండా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. చుట్టుప్రక్కల పరిశ్రమలు దుకాణాలు హోటల్లు ఇతర వ్యాపారస్తుల వ్యాపారాలు బంద్ నిర్వహించి 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రోడ్డుపై రాస్తారోకో చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి, మన రాజ్యాంగాన్ని ఎప్పటికప్పుడు, భారత దేశ సామాజిక స్థితిగతులను అంచనా వేసుకుంటూ ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ సామాజికంగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని భారత దేశవ్యాప్తంగా పర్యటించినటువంటి రాహుల్ గాంధీ దేశ స్థితిగతులను అంచనా వేసుకొని, దేశంలో ఉన్నటువంటి బీసీలకు జనాభా , రిజర్వేషన్లు కల్పించాలని లక్ష్యంతో పిలుపునిచ్చి భారత్ జోడు యాత్ర దేశంలో ఉన్న బీసీల పరిస్థితులను బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే బీసీ కుల గణన చేసి చరిత్ర ఘనత రేవంత్ రెడ్డి గారిదే అని, ఈరోజు బీసీలకు కులగనన అన్ని పార్టీ లు మద్దతు ఇస్తున్నాయి అంటే సంతోషం అని, ఇలా చిత్తశుద్ధితో ఉండాలి అని కోరారు. ఈరోజు కులగనన జరిపిన ఘనత సాహసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని , ఇలానే అన్ని పార్టీలు కలిసి పోరాడుదాం అని బీసీలకు న్యాయం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం లోని కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**జహీరాబాద్ అక్టోబర్ 28 (సిరి న్యూస్)** జహీరాబాద్ తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు బీసీ బంద్ కు జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు ,నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు . బీసీ రిజర్వేషన్ల అమలుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పట్టణంలో మోటార్ సైకిళ్ళ పై తిరుగుతూ బంద్ కు సహకరించాల్సిందిగా దుకాణ దారులను వ్యాపారస్తులను కోరడంతో తమ తమ దుకాణాలను మూసి వేసి బంద్ కు మద్దతు తెలిపారు అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తానే




కోర్టులో కేసులు వేయించి స్టే తెచ్చుకున్న తీరు ప్రజలను మోసం చేసే దానికి నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తీరుపై బీసీ జేఏసీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంద్‌లో భాగంగా పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద నిరసన తెలిపారు .ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ , కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిములు ,ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,అమీత్ కుమార్, షికారి గోపాల్, బరూర్ దత్తాత్రి , శంకర్ సాగర్, రాజు, శంకర్ బిసి జేఏసీ నాయకులు పెద్దగొల్ల నారాయణ హుగ్గెల్లి రాములు, కొండాపురం నర్సిములు, విశ్వనాధ్ యాదవ్, బిసి మైనారిటీ నాయకులు ఇమ్రాన్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్, సుధీర్ బండారి, మాదీనం శివ ప్రసాద్, బిసి సంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 18 (సిరి న్యూస్) :** బి సి జే ఎ సి ఇచ్చిన బంద్ లో పాల్గొన్న. బి సి బహుజన సంఘాలు. 42 శాతం బి సి రిజర్వేషన్ ల అమలు కోసం తెలంగాణా బి సి జే ఏ సి ఇచ్చిన తెలంగాణా బంద్ లో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం లో బంద్ నిర్వహించిన సంగారెడ్డి జిల్లా బి సి జే ఎ సి నాయకులు ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుండి కొత్త బస్టాండ్ వద్ద బస్సులు నడవకుండా కొత్త బస్టాండ్ ముందు బైటయించిన బి సి జే ఏ సి నాయకులు మద్దతు ప్రకటించిన బి ఆర్ ఎస్ బి జే పి, సి పి ఐ, నాయకులు అనంతరం కొత్త బస్టాండ్ నుండి పోతి రెడ్డి పల్లి చౌరస్తా వరకు ర్యాలీ గా వెళ్లి జాతీయ రహదారి 65 పైన రాస్తా రోకో చేసిన బి సి జే ఏ సి నాయకులు పాల్గొన్న వివిధ పార్టీ ల నాయకులు బీసీ బహుజన కుల సంఘాల నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం బి సి లకు 42 శాతం బి సి రిజర్వేషన్ ల బిల్లు ను చేస్తూ గవర్నర్ కు పంపిన బిల్లు ను వెంటనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పతి ద్వారా ఆమోదం పొందేలా కృషి చేయాలని బి సి లకు కల్పిస్తు స్థానిక సంస్థల్లో పోటీ చేసేలా అవకాశం కల్పించాలి అని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమం లో బి సి జే ఏ సి సంగారెడ్డి జిల్లా చైర్మన్ ప్రభు గౌడ్, టీపీ జే ఏ చైర్మన్ వై అశోక్ కుమార్ బి సి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్,బి సి జే ఏ సి వైస్ చైర్మన్ శ్రీధర్ మహేంద్ర, రమేష్, మల్లికార్జున్ పాటిల్, కన్వీనర్ లు కుమ్మరి సాయి లు, కోప్పేరా వెంకట హరి హర కిషన్, గోకుల్ రామ కృష్ణ, మీడియా ప్రతి నిధులు కూన వేణు, మహేష్ కుమార్, నాయకులు లక్ష్మి, మంగమ్మ, మానస విరమణి, బహుజన సంఘాల నాయకులు మల్లయ్య, వేణు గోపాల్, రాజు సుమన్, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జై పాల్ నాయక్, రాజేందర్ నాయక్, బి జే పి నాయకులు పోచారం రాములు, రాజుగౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు నక్క నాగరాజు గౌడ్, పైతార సాయి కుమార్,సిపిఐ నాయకులు మహబూబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# నిరసన దీక్షలో పాల్గొన్న టీజీఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 18 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా బిసి లకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలంటూ బిసి జెఏసి చేపట్టిన బంద్ కు మద్దతుగా డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యం లో సంగారెడ్డి పట్టణం లోని నటరాజ్ థియేటర్ ఎదురుగా నిరసన దీక్ష చేపట్టారు. పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీజీఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు కల్పించాలనేది రాహుల్ గాంధీ ముఖ్యోద్దేశ్యం అన్నారు. బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన బిసి కులాలు అభివృద్ధి లోకి రావాలంటే బీసీ రిజర్వేషన్లు ఒక్కటే మార్గం అని రాహుల్ గాంధీ ఉద్దేశ్యం అని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రిజర్వేషన్ లకు కట్టుబడి ఉన్నారు. చిత్త శుద్ధి తో అసెంబ్లీ లో బిల్లు పెట్టి బీసీ రిజర్వేషన్ల పై ఆర్డినెన్సు తీసుకువచ్చారు. సోనియాగాంధీ ఏవిధంగా అయితే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం చిత్తశుద్ధి తో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారో అదే విధంగా పార్లమెంట్ లో బిసి రిజర్వేషన్ లు పెంచుతూ బిల్లు పెట్టి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బిసి ల పట్ల తన చిత్తుశుద్ధి నీ చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూలకంటి ఆంజనేయులు, తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్, ప్రభు గౌడ్ కిరణ్ గౌడ్ , రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాతో జాగ్రత్త

- పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి



**పటాన్ చెరు, అక్టోబర్ 18, (సిరి న్యూస్):** విద్యార్థులు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్ చెరు పట్టణ పరిధి లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విశ్వ భారతి లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భవాని అధ్యక్షతన నిర్వహించిన లీగల్ అవేర్నెస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటాన్ చెరు సీఐ వినాయక రెడ్డి హాజరై ప్రసంగించారు... విద్యార్థులు సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ వివరాలు ఇతరులతో పంచు కోరాదని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయరాదన్నారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

**విద్యార్థులకు చట్టాల పై అవగాహన అవసరం**

ప్రతి విద్యార్థి చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని విశ్వ భారతి లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భవాని అన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో లీగల్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థులకు రైట్ టు ఎడ్యుకేషన్, బాల్యవివాహాలు, పోక్సో పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువు కొని లక్ష్యాలను సాధించాలన్నారు. క్రమశిక్షణ తో పాటు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలికలు ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ స్పందన చౌదరి,

విశ్వ భారతి లా కళాశాల అధ్యాపకులు రమ్య, కీర్తి, తేజశ్రీ, తేజ సప్తోజి, గురుమూర్తి, యాష్ వర్ధన్, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.